

# చంద్రునికో నూలుపోగు

— బొర్గుల లక్ష్మీనాథవర్మ

బయట మనిషి అలికిడి అవడంతో టైపు చేయడం ఆపి 'ఎవరూ?' అంది జీవిత.

స్వింగ్‌డోర్ బయట అలసిపోయిన కండరాలను ఉత్తేజ పరుచుకుంటు న్నాడు అతను.

జవాబు రాకపోవడంతో కుర్చీలోంచి లేచి తలుపు దగ్గరికి వచ్చింది జీవిత.

సిల్వెస్టర్ స్టాలిన్‌లా కండలు తిరిగిన ఆ అందగాణ్ణి చూడగానే ఓ క్షణం అదిరిపోయినా అతని పర్సనాలిటీ చూసి మురిసిపోయింది జీవిత, అతడు డోర్ దగ్గరికి రావడంతో గభాలున వెళ్ళి కుర్చీలో కూలబడింది.

డోర్ తెరుచుకుని లోపలికి వచ్చాడు అతను.

"హల్లో జీవితా!" నవ్వుతూ పలకరించాడు అతను. తన పేరున పెట్టి అతను పిలవడంతో ఆశ్చర్యపోయింది జీవిత.

"ఎవరు మీరు?" తడబడుతూ అడిగింది.

"ఎవరు మీరా?" అంటే నేనెవరో తెలియదన్న మాట! వర్మ... కిశోర్ చంద్రవర్మ! ఈ ఫర్మ్‌లో ఏకైక సేల్స్ ఎక్స్‌క్యూటివ్‌ని!" అర్థమయిందా అన్నట్లు. చూశాడు జీవితవైపు.

"ఓహ్! వర్మగారు మీరేనా?" అంది జీవిత మెల్లిగా.

"ఎస్! మీరు కొత్తగా జాయిన్ అయ్యారు కదా?" అడిగాడు వర్మ.

"అవును!" అంది జీవిత. "టెంపరరీగా..."

"ఐ 'సిటీయూ!" అన్నాడు వర్మ. 'మళ్ళీ కలుద్దాం!" అంటూ విసురుగా బయటికి వెళ్ళి పోయాడు.

ఓ తుఫాను వచ్చి వెలిసినంతగా ఫీలయింది జీవిత.

మళ్ళీ టైపు చేయడం మొదలెట్టి ఓ నిముషమైనా కాకుండా ఆగిపోయింది. జీవిత కళ్ల ముందు ఇంకా వర్మనే కనబడుతున్నాడు. కండలు తిరిగిన అతడి శరీరమే కనబడుతోంది! చిన్నగా నిట్టూర్చి లేచి బయటికి వెళ్ళింది.

"హాయ్ జీవితా!" పలకరించింది సుమిత్ర, అక్కౌంటెంట్.

"హల్లో!" అంటూ ఆమె దగ్గరికి వెళ్ళింది జీవిత.

"ఆ పరిచయమయ్యాడా మిస్టర్ సిల్వెస్టర్ స్టాలోన్!" నవ్వుతూ అడిగింది సుమిత్ర.

"ఆయన పేరు వర్మ అని చెప్పాడే!" అనుమానంగా

అంది జీవిత.

'ఆ! అతనే! మేమంతా అతన్ని సిల్వెస్టర్ స్టాలోన్ అనే అంటాం'' జవాబేమీ ఇవ్వకుండా నిలబడింది జీవిత. ఆమెకింకా అతడే గుర్తొస్తున్నాడు.

'వస్తా!' అంటూ లేడీస్ టాయిలెట్ వైపు వెళ్ళింది జీవిత. అద్దంలో ముంగురులు సరి చేసుకుని లైట్‌గా మేకప్ చేసుకుని వచ్చి టైప్ రైటర్ ముందు కూర్చుంది.

మధ్యాహ్నం లంచ్ చేస్తూ క్యాంటీన్‌లో చుట్టు పరికించింది అతడున్నాడేమోనని! ఊహు ఎక్కడా అగుపడలేదు. సాయంత్రం అయిదయ్యాక హాయిగా ఊపిరి పీల్చుకుని బయటపడి బస్టాప్ చేరుకుంది జీవిత.



★ ★ ★ ★

''హల్లో!'' పలకరించాడు వర్మ. స్పీడుగా వెళుతూ ఎందుకో చటుక్కున చూశాడు. బస్టాపులో నిలబడి వుంది జీవిత. కారుని రివర్స్ చేశాడు.

అతనేనా అన్నట్లు కనురెప్పలు టపటప లాడించి, నులుముకుని మరీ చూసింది జీవిత.

అతనే! సిల్వెస్టర్ స్టాలోన్!

''ఎటు వెళుతున్నారు? అటా? ఇటా?''

''ఇటే!'' చేయి చూపింది జీవిత.

''సారీ'' అంది చిన్నగా, అలా అతని మీద పడడంతో సిగ్గు పడింది జీవిత. మరింత గట్టిగా సీటుని పట్టుకుంది.

పది నిముషాల్లో జీవిత ఇంటిముందు నిలబెట్టాడు కారుని. తన ఇంటి అడ్రసు ఈయనకెలా తెలుసు?' అంటూ ఆశ్చర్యపోయింది. సరిగ్గా ఆమె అనుకుంటున్న విషయమే వర్మ చెప్పాడు.

''మీ ఇల్లు నాకెలా తెలుసా అని ఆశ్చర్యపోతున్నారు కదూ?'' అని. అతని నవ్వు జీవితను ముగ్ధురాలిని చేసింది.

ఆడపిల్ల [illegible] తగిలితే అదిరిపడే మగాడు, ఒంటరిగా వున్నప్పుడు [illegible] ఏమైనా ఏ పనైనా చేస్తే? లిఫ్ట్ ఆగిపోయింది మధ్యలో. అందులో వున్నది ఆ ఇద్దరే! ఆమె ఆనందం కోసం ఏ పనైనా చేసే అతను ఆగిపోయిన లిఫ్ట్‌లో ఆ అమ్మాయి ఒంటరిగా వుంటే, అదీ ఆమె కోరారా ముద్దిమ్మంటే బెదిరిపోయాడు. కౌగిలించుకుంటే అదిరిపోయాడు!

ఆడపిల్ల అంటే అంత భయం ఎందుకు అతడికో? వాళ్ళతో చనువుగా వున్నా ఆ [illegible] ఎందుకు మడి కట్టుకుంటున్నాడు?

''అయితే రండి! మధ్యలో ఎక్కడైనా డ్రాప్ చేస్తాను!''

జీవిత అందంగా కనబడింది వర్మ కంటికి. అప్పుడే నీళ్ళలోంచి తీసిన చేపలా మిలమిల లాడుతోంది. ఆల్చిప్పల్లాంటి కళ్ళు సంపెంగ ముక్కు, గులాబీ రేకుల్లాంటి పెదాలు!

''ఫర్వాలేదు రండి!'' తడబడుతున్న జీవితను చూసి అన్నాడు వర్మ. తప్పలేదు జీవితకు.

''మీకు శ్రమ ఇచ్చినట్లు అవుతుందేమో!'' అంది.

''అదేం లేదు! రండి!'' అంటూ కారు డోరు తీశాడు.

కారును విపరీతమైన వేగంతో పరుగెత్తించాడు వర్మ. మాక్సిమమ్ స్పీడులో నడపడం అతడికిష్టం. సడన్ బ్రేకులు, అనుకోని మలుపులు తిరుగుతున్న కారులోంచి తాను పడిపోతానేమోనన్న భయంతో జీవిత సీటుని గట్టిగా పట్టుకుంది. ఓసారి మలుపు తిరగడంతో బాలెన్స్ తప్పి ఏకంగా వర్మ మీదికి ఒరిగిపోయింది.

అవునంటూ తల ఊపింది జీవిత.

''మీ గురించిన అన్ని విషయాలు నాకు తెలుసు! బైబై వస్తాను. రేపు ఆఫీసులో కలుద్దాం!'' అంటూ కారు డోర్ తెరిచాడు వర్మ.

'అయ్యో ఒక్కసారి ఇంటిలోకి వచ్చి వెళ్ళిపోతే బాగుండును!'' అనుకొంది జీవిత మనసులో.

కారు కదిలింది. వెళ్ళిపోయింది. కనుమరుగయ్యేంత వరకు చూస్తూ నిలబడి పోయింది జీవిత. ఆ నిముషంలో శరీరమంతా నీరసం ఆవహించింది, ''విచిత్రమైన వ్యక్తి!'' అనుకొంటూ ఇంట్లోకి నడిచింది.

★ ★ ★ ★

చాలా తొందరంగా ఆఫీసుకు చేరుకుంది జీవిత. ఫైలు పని చేస్తూ ఓ కన్ను తలుపు వేపే వుంచింది. వర్మ వస్తాడేమోనని! మధ్యాహ్నం ఒంటి గంటయినా వర్మ జాడలేదు.

జీవితలో ఆకలి, కోపం, అసహనం పెరిగిపోయాయి ఎంత ఒద్దనుకున్నా కొలీగ్ సుమిత్రను అడగకుండా ఉండలేక పోయింది జీవిత.

''ఈ రోజు మిస్టర్ స్టాలోన్ ఆఫీసుకు రాలేదా?'' జీవిత ప్రశ్నకి ఆశ్చర్యంగా, అదో రకంగా చూసింది సుమిత్ర.

''అతను ఇక్కడ వుండడు. క్రిందా!. ఏం?'' అంది సుమిత్ర గుంభనంగా నవ్వుతూ.

''ఏం లేదు! ఊరికే!'' అని తప్పించుకొని ఎవరూ చూడకుండా క్రిందికి వచ్చింది.

ఎక్కడని వెదకాలి? అన్ని గదులు ఒకే మాదిరిగా వున్నాయి! ఏ గదిలో ఉంటాడో వర్మ!

కారిడార్ నడుస్తూంటే ఓ చోట కనబడింది వర్మ నేమ్ ప్లేట్! ''అమ్మయ్య!'' అనుకొని చిన్నగా తలుపు తట్టింది.

''కమిన్!'' అని లోపలినుండి వినబడింది. గుండె నిండా ధైర్యం నింపుకుని లోపలికి అడుగు పెట్టింది జీవిత.

''ఎవరు కావాలి?'' వర్మ ఒక్కడే ఉంటాడనుకొన్న జీవిత ఓ ఆడమనిషి అడిగిన ప్రశ్నకి ఆశ్చర్యపోయింది.

''వర్మ... వర్మగారు లేరా?'' అంది తడబడుతూ.

''లంచ్‌కి వెళ్ళాడు!'' చెప్పేసి తన పనిలో మునిగిపోయింది ఆమె. నిరాశగా వెనుదిరిగింది జీవిత.

''ఏమైనా చెప్పాలా?'' జీవిత తలుపు తెరుస్తుంటే అడిగింది ఆమె.

''లేదు... ఏం లేదు!'' అంటూ బయట పడింది.

''ఎక్కడికెళ్ళావ్ ఇంత సేపు?'' అడిగింది సుమిత్ర.

''బయటికెళ్ళాను!'' ముక్తసరిగా అనేసి తన సీట్లోకి వెళ్ళి పోయింది జీవిత.

మూడు గంటలకు ఆఫీసు పని మీద క్రింద కెళ్ళాల్సి వచ్చింది జీవితకు. ఫైలు తీసుకొని కిందికి బయలు దేరింది.

లిఫ్ట్ దగ్గర ఎదురయ్యాడు వర్మ. అతణ్ణి చూడగానే గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది జీవితకు.

''హల్లో!'' పలకరించాడు చిరునవ్వుతో.

"హల్లో!" చిన్నగా అంది జీవిత.

"లంచ్‌లో ఎక్కడికెళ్ళారు?" ఊపిరి బిగబట్టి అంది జీవిత.

"ఓహ్! ఫ్రెండొకడొచ్చాడు. కంపెనీ కోసం వాడితో బయటికి వెళ్ళాను" మామూలుగా చెప్పినా జీవిత మనసు బాధగా మూల్గింది. ఉదయం నుండీ అతని కోసం ఎంత ఎదురు చూసింది తాను! కనీసం లంచ్ టైంలోకూడా కలవలేదు. జీవిత కళ్ళలో తడి!

"నిన్న మీరు లిఫ్ట్ ఇచ్చినందుకు థాంక్స్!" నిన్నటి రోజును గుర్తు చేసింది జీవిత.

"మీ ఆనందం కోసం!" అన్నాడు వర్మ నవ్వుతూ.

"అరె! ఏమయింది?" గాభరా పడిపోయాడు వర్మ. చుట్టూ చూశాడు లిఫ్ట్ ఆగిపోయి వుంది.

"లిఫ్ట్ ఆగిపోయిందా?" జీవిత గుండె మళ్ళీ వేగం పెంచింది. అందులో తామిద్దరమే! ఓహ్! కళ్ళు మరింత పెద్దవి చేసి చుట్టు చూసింది జీవిత. ఇద్దరే!

"ఎమర్జెన్సీ బెల్లెక్కడుందో!" చుట్టూ చూశాడు వర్మ.

"ఎందుకలా గాభరా పడిపోతారు? కాస్త ఆగండి! కరెండు పోయిందేమో! వస్తే కదులుతుంది కదా! కూర్చోండి!" అంది జీవిత తాను కూర్చుంటూ. వెచ్చగా వుంది. చీకటిగా వుంది. జీవిత మనసంతా ఏదోలా వుంది. వర్మ దూరంగా వున్నా అతడి కౌగిట్లో వున్నట్లు ఫీలయింది. కొద్ది కాలం కరెంటు రాకుంటే బాగుండు! అనుకొంది మనసులో

"అరె! అవతల ముఖ్యమైన పనులున్నాయి!"

"ఉంటే వున్నాయి లెండి! లిఫ్ట్ కదలకుంటే ఏం చేస్తాం?" ఏం మగాడీ మనిషి? ఆడది ఒంటరిగా వుంటే కొంచెమైనా చలించడేమిటి? కనీసం నాలుగు తీయటి మాటలైనా? ఓ ముద్దు! ఓ కౌగిలింత! ఏదీ లేదు?

"కూర్చోండి!" అంటూ వర్మ చేయిపట్టి క్రిందికి లాగింది జీవిత. ఆ విసురుకి కూలబడ్డాడు వర్మ.

[illegible]



"అరె! ఏమిటిది?" విస్తుపోయి లేచాడు వర్మ

'మగాడు కాడా?' అన్న అనుమానం వచ్చింది జీవితకు. ఇక లాభం లేదని లేచింది జీవిత.

"భయంగా వుంది ఈ చీకట్లో!" అంటూ, భయం నటిస్తూ వర్మ భుజాన్ని పట్టుకుంది, ఆ తర్వాత రెండు చేతులను వర్మ చుట్టూ చేర్చి తన వైపు తిప్పుకుంది.

"ఏమిటిది? ఏం చేస్తున్నారు?" కంగారు పడిపోయి దూరం జరిగాడు వర్మ.

నవ్వుకుంది జీవిత.

"ఏమీ లేదు చలిగా వుంది!" గోముగా అంటూ మళ్ళీ అతని నడుమును చుట్టేసింది జీవిత.

ఊపిరి ఆడనట్లు ఫీలయిపోయాడు వర్మ.

వర్మ ఛాతీకి తన వక్షోజాలను గట్టిగా అదిమింది జీవిత. పురుగులు, జెర్రులు పాకినట్లు ఫీలయ్యాడు వర్మ. అతనికేమీ పాలుపోవడం లేదు. జీవితను ఎలా తప్పించుకోవాలో అర్థం కావడం లేదు.

కన్నెపిల్ల కామపిశాచిగా మారితే దాని పర్యవసానం ఎలా వుంటుందో బాగా తెలుసు వర్మకు. ఇప్పుడు జీవిత కూడా అలాగే వుంది. ఎలాగైనా ఆమె నుండి తప్పించుకోవాలి. ఏ మాత్రం చనువిచ్చినా అంతే సంగతులు!

నిబ్బరంగా మారిపోయి జీవితను దూరంగా నెట్టేశాడు. లిఫ్ట్ గోడకు గుద్దుకుంది జీవిత.

"ఛీ! దుర్మార్గుడా!" కోపంగా ఛీ కొట్టింది జీవిత.

"చూడండి జీవితగారూ! ఒంటరిగా వున్నంత మాత్రాన ఇలా మీతో సరసాలు, శృంగారాలు చేయాలని నాకు లేదు. మిమ్మల్ని కాదన్నందుకు నాలో మగతనం లేదనిగానీ, నేను మగాణ్ణి కాదని గానీ మీరు అనుకోవచ్చు! నేను మగాణ్ణే! నాలో మగతనం వుంది! కాకపోతే కొన్ని క్షణాల కోరికని, ఉద్రేకాన్ని మీతో తీర్చుకుంటే ఆ తర్వాత జీవితంలో బాధ పడేది నేను కాదు మీరు! దయచేసి నన్ను అపార్థం చేసుకోకండి! మీ శరీరంలో పుడుతున్న వేడిని నేను చల్లార్చలేను! మీ మనసులోని కోరికను నేను తీర్చలేను. అయిదు నిముషాల మీ బులపాటం తీరడానికి ఒక్క నేనే అవసరం లేదు. ఏ మగాడైనా సరిపోతాడు. ఇలా అక్రమ సౌఖ్యం పొందడం తప్పని తెలిసే నేను తప్పు చేయలేను. ఇంకా మీరు అదే కోరుకుంటే ఇంకెవరినైనా చూసుకొండి! మీ కోరికను, ఆశను నేను తీర్చలేక పోతున్నందుకు నన్ను క్షమించండి! ఈ విషయంలో నన్ను మీరు ఎలా అర్థం చేసుకున్నా ఫరవాలేదు. ఇకపై మీరు నన్నో స్నేహితుడిగా గుర్తిస్తే ఆనందిస్తాను!"

కిశోర్ చంద్రవర్మ మాటలకు అవాక్కయింది జీవిత. ఆమె మొహంలో ఏ భావాలున్నాయో గమనించ లేకపోయాడు వర్మ ఆ చీకట్లో!

లిఫ్ట్ దిగి వెళ్ళిపోతున్న వర్మ, జీవిత కళ్ళకి ఓ వెలుగుతున్న దీపంలా కనిపించాడు. ఆలస్యమైపోయిందన్న ఆలోచనే వున్న వర్మ మాత్రం శిలలా నిలిచిన జీవితను చూడనేలేదు.

## లేదు



ఇంటర్వెల్‌లో క్యాంటీన్ దగ్గర కలిసిన మిత్రుడితో...

రామారావు: ఏం కృష్ణా! సినిమాకు వచ్చావా?

కృష్ణ: అబ్బే! వాల్‌పోస్టర్లు చూడడానికి అని వ్యంగ్యంగా సమాధానం ఇచ్చాడు.

— బి.యం. శ్రీనివాస్.

ఎవరో కార్టూనిస్టు- అతని కార్టూన్ల ఆల్బంని బలవంతంగా చూపించాడట- అప్పట్నించి!

